ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 26 జూన్ , 2025 | పేజీలు : 06

## ఎన్ఎస్‌పి భూముల సర్వే పరిశీలన



**ప్రజాపక్షం/హాలియా:** అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్‌పి భూముల సర్వేను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఇబ్రహీంపేట గ్రామంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్‌పి భూ ముల సర్వేను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ ప్రాం తంలో ఉన్న ఎన్ఎస్పి భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ భూములకు సంబంధించిన వివరాలను రికార్డ్ ప్రకారం వివరించారు. జిల్లా కలెక్టర్ కేవలం ఎన్ఎస్పి భూముల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి వాటి వివరాలను మాత్రమే అడిగి తెలుసుకున్నట్లు ఇంచార్జ్ తాసిల్దార్ రఘు తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి, ఆర్ ఐ నవీన్ కుమార్, సర్వేయర్లు ఉన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### మనుధర్మ సంస్కృతిని తరిమికొడదాం

### ఆదివాసీ బంజారాల దేవతారాధన, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం

### మంత్రి దనసరి సీతక్క



**ప్రజాపక్షం /సూర్యాపేట:** భారత రాజ్యాంగాన్ని కాపాడుకొని మనుధర్మ సంస్కృతిని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రెడ్డి హాస్టల్ లో ఏఐసిసి ఆదేశాలతో మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సహకారంతో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన జరుగుతున్న కాంగ్రెస్ ఆదివాసి బునియాది కార్యకర్తల సమ్మేళనంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఆర్ఎస్ఎస్, బిజెపిల మనుధర్మ సంస్కృతిని ఆదివాసి బంజారలపై రుద్దుతూ ప్రతి తండాలో, ప్రతి గూడాల్లో మనుసంస్కృతిని వ్యాప్తి చేస్తూ వారి సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగయ్యే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గిరిజన, ఆదివాసిల దేవతలను, ఆచారాలను మరవద్దని కోరారు. భారత రాజ్యాంగం ఆదివాాసి గిరిజనులకు ఎన్నో హక్కులను కల్పించిందని, వాటి నేడు ఒక్కొక్కటిగా బిజెపి, ఆర్ఎస్ఎస్ అమలు చేయకుండా అడ్డుకట్ట వేస్తుందన్నారు. భారత రాజ్యాంగం, హక్కులను ఆదివాసులు ఐక్యంగా ఉండి కాపాడుకోవాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బ్రాహ్మణిజాన్ని పెంచిపోషించి వారి భావాజాలనను ఆదివాసులపై రుద్దుతుందని చెప్పారు. ఏ దేవున్ని పూజించాలో కూడా బిజెపి, ఆర్ఎస్ఎస్ చెప్పడం సరైంది కాదన్నారు. అంతే కాకుండా దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆదివారసి గిరిజనులకు నాడు జవహర్ లాల్ నెహ్రు నుండి మొదలుకొని నేటి రాహుల్ గాంధీ వరకు అన్ని రంగాల్లో పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. నాడు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసి బంజారల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ రాహుల్ బాల్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోట్య నాయక్ భూక్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, ప్రోగ్రాం ఇన్ చార్జీ లింగం నాయక్, బంజార నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుండే లక్ష్యసాధనకు కృషి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నిడమనూరు:** విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు చెప్పారు.బుధవారం ఆమె నిడమనూరు మండలం, ముకుందాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో వివిధ అంశాలపై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని వృద్ధిలోకి రావాలని, అందుకోసం విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి చేయాలని అన్నారు. పాఠశాల పరిశుభ్రతను, ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు .కాగా ఈ పాఠశాలను బీడీఎల్ సామాజిక బాధ్యత కింద నిర్మించిన విషయం తెలిసిందే . జిల్లా కలెక్టర్ పాఠశాల నిర్మాణంతో పాటు, గదులు, పరిసరాలు, సౌకర్యాలను పరిశీలించారు. కాగా పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది అదనపు గదులు కావాలని ఇది వరకే కోరిన విషయం తెలిసిందే.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, డిఈఓ బిక్షపతి , తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

## మత్తుపదార్థాల నిర్మూలనకు నషా ముక్త్ భారత్ అభియాన్



### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/యాదాద్రి :** మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహిస్తామని అన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఎవరు కూడా పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని హితవు పలికారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు. పాఠశాలలలో, కాలేజీ లలో విద్యార్థులచే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై పై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపీ లక్ష్మీ నారాయణ, రెవిన్యూ డివిజనల్ అధికారికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, అటవీ శాఖ అధికారి పద్మజా, ఎక్సైజ్ సూపర్నెంట్ విష్ణు మూర్తి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింగరావు, జిల్లా విద్యా అధికారి సత్య నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి సునంద పాల్గొన్నారు.

# సంకల్ప శుద్ధితో ప్రజల కోసం...

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** అధికారంలో లేనప్పటికీ పది సంవత్సరాల పాటు నిత్యం ప్రజల్లో ఉండి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా సమస్యలు తెలుసుకుని అత్యధిక మెజారిటీతో గెలిచి ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంకల్ప శుద్ధితో ప్రజల కోసం పరిష్కార మార్గాలకై నిత్యం పరితపిస్తూ ముఖ్యమంత్రి, మంత్రు ల వద్దకు వెళ్లి తన నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకు వినతి పత్రాలు ఇవ్వటమే కాకుండా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయిస్తూ కొత్త కాలువలు ప్రాజెక్టులు మూసీనది మరమ్మత్తులు ప్రక్షాళన రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలకు కృషి చేస్తున్న ఆయన తీరు నభూతో నా భవిష్యత్తు అన్నట్లుగా స్పష్టమవుతుంది. తాజాగా ఆయన బుధవారం హైదరాబాద్ లోని జలసౌధాలో ఇరిగేషన్ శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి భువనగిరి నియోజకవర్గంలోని పోచంపల్లి మండలానికి సంబందించిన అలీనగర్ కాలువల,బీబీనగర్, భువనగిరి మండలాలకు సంబందించిన బోల్లేపల్లి కాలువ, వలిగొండ మండలానికి సంబందించిన బీమలింగం కాలువల మరమ్మత్తుల కోసం రూ 30కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. చిన్నేరు వాగుపై ఉన్న మాదారం, వడపర్తి, అనాజీపురం, బోల్లేపల్లి వద్ద చెక్ డ్యాముల నిర్మాణం కోసం రూ 25 కోట్లు మంజూరు చేయాలని కోరారు.మూసీ వాగుకు సంబందించిన అన్ని ఫీడర్ కాలువల యందు గుర్రుపు డెక్క ఆకు తొలగించుటకు, నిర్వాహణకు ప్రతీ సంవత్సరం రూ.1 కోటి 20లక్షల బడ్జెట్ కేటాయించాలని కోరారు.కాగా ఆయన ప్రత్యేక శ్రద్ధతో హెచ్ఎండిఏ అధికారులతో కలిసి భారీ ప్రణాళిక వ్యయంతో తీసుకున్న నిర్ణయం హామీ మేరకు పోచంపల్లి పట్టణంలో పెద్ద చెరువు కట్టపై మినీ ట్యాంక్ బండ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల పోచంపల్లి మండల వ్యాప్తంగా డ్రైనేజీలు అంతర్గత సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.17 కోట్ల నిధులను మంజూరు చేసిన విషయం తెలిసిందే. అంతేకాకుండా వచ్చే పంటకు ఎలాగైనా సాగునీరు అందించాలనే పట్టుదలతో రైతన్నలకు వ్యవసాయానికి వెన్ను దన్నుగా నిలవాలని నెలాఖరు వరకు మూసీ నది మరమ్మతులు వెడల్పు వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్న ఆదేశాలతో ముమ్మరంగా పిల్లాయిపల్లి కాలువ మరమ్మతులు ఒకవైపు సాగుతూ ఉండటం కాలువ రూపురేఖలు పూర్తిగా మారిపోయినట్లుగా దర్శనమిస్తుండడం విశేషం. అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే పెద్ద మొత్తంలో రూ.56 కోట్లతో వినూత్న ప్రాజెక్టులను చేపట్టి తన పాలన దక్షతను నిరూపించుకుంటున్నారు.



# అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జిల్లా కేంద్రంలోని వాసవి కన్యాకాపరమేశ్వర అమ్మవారి దేవాలయం వద్ద బుధవారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లావీ 104ఎ రీజియన్ 6 సూర్యాపేట వాసవియాత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదలు, బాటసారుల ఆకలితీర్చడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ నాయకులు యమా సంతోష్, శింగిరికొండ రవీందర్, బిక్కుమల్ల కృష్ణ, పబ్బతి వేణుమాదవ్, శ్రీనివాస్, గుడుగుంట్ల విద్యాసాగర్, నాగరాజు, సతీష్, శ్రీరంగం రాము, కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/మునగాల:** కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను రద్దు చేయడం సరైందికాదని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్.రాంబాబు అన్నారు. బుధవారం సిఐటియు మండల కమిటి ఆధ్వర్యంలో తహసిల్దార్ రామకృష్ణారెడ్డికి జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె నోటీసును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకవచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మైసయ్య, వీరబాబు, సైదులు, నరేష్ పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల కమిటీ

# పెరిగిన దినసరి కూలీల రేట్లు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గత ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పార్‌బాయిల్డ్ మోడ్రన్ రైస్, ఆయిల్, దాల్‌మిల్ వర్కర్స్ వేతనాలపై కార్మికులు, యాజమాన్యాలతో మంగళవారం చర్చలు జరిపినట్లు టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర అంజిబాబుయాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రోజువారి వేతనం రూ.555 కాగా ప్రస్తుతం 620కు పెరిగాయని, అదేవిధంగా సెలవు రోజు పని చేస్తే గతంలో అదనంగా రూ.90 అందించగా ఇప్పుడు రూ.100, వార్షిక బోనస్ గతంలో రూ.2వేలు కాగా ప్రస్తుతం రూ.2300 పెంచడం జరిగిందన్నారు. సమావేశంలో నాయకులు పి.వెంకటేశ్వర్‌రావు, ఎ.వెంకన్న, ఎ.లచ్చయ్య, కనకయ్య, సుమన్, శంకర్ పాల్గొన్నారు.



# దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** వర్షాకాలం ప్రారంభం కావడంతో దోమల పెరుగులతో వ్యాధుల ప్రభలిత నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులు సూచించారు. శుద్ధినీటి నిల్వ, పరిశుభ్రత, శిధిలావస్థలో ఉన్న భవనాలు ఖాళీచేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. బుధవారం పట్టణంలోని 22వ వార్డులో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలపెరుగుదలతో సంభవించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారించేందుకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిలోని కూలర్లు, వాడిన టైర్లు, చెట్ల తొట్లలో నీరు నిల్వ ఉండకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డిఈ సత్యారావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సారుగండ్ల శ్రీనివాస్, ఎఇ తిరుమల్లయ్య, జాన్‌పాటి నాగయ్య, శ్రీను, టిఎంసి శ్వేత, సయ్యద్ సమ్మి, శివప్రసాద్ పాల్గొన్నారు.

# తలసేమియా బాధితులకు అండగా ఎస్‌బిఐ ఉద్యోగులు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తలసేమియా బాధితుల కోసం ఎస్‌బిఐ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని సూర్యాపేట ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం జూలై 1న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎంజిరోడ్డులో మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత ఏడు దశాబ్దాలుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తూ చేరువైందని అన్నారు. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకుని ఖాతాదారులు మెరుగైన సేవలు అందిస్తూ బ్యాకింగ్ రంగంలో ముందుందని అన్నారు. రైతులకు, విద్యార్థులకు, మహిళ సంఘాలకు, వ్యాపార రంగాల వారికి వివిధ రకాల రుణాలను అందించి వారి అభివృద్ధికి తోడ్పడుతూ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఉద్యోగుల రీజనల్ సెక్రటరీ అయితగొని మహేష్, ఆఫీసర్స్ రీజనల్ సెక్రటరి విజయభాస్కర్, సేవా ఎజిఎస్ సురేందర్, టౌన్ బ్రాంచ్ మేనేజర్ ఫణికుమార్, విఠల్ బాబు, కిషోర్, క్రాంతి, అనిల్, మెడికల్ ఆఫీసర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# డీలర్ల నియామక పరీక్ష నామమాత్రమేనా?



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన రేషన్ డీలర్ల నియామక పరీక్ష నిర్వహణ తూతూ మంత్రంగా, నామమాత్రంగానే జరిగిందా అనే సందేహాలు ఉన్నాయని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రభుత్వం డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసి కొంతకాలం గడిచిన తరువాత నిర్వహించినా పరీక్షా ఫలితాలు తెలుపకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. కొద్ది మందికి మాత్రమే అధికారుల నుంచి రేషన్‌షాపు డీలర్లుగా నియామకమయ్యారని సమాచారం అందినట్లు జరుగుతున్న ప్రచారంలో నిజానిజాలు తేల్చి అందరి సమక్షంలో ఫలితాలు విడుదల చేసి నిజమైన అర్హులను నియమించాలన్నారు. ఇప్పటికే రేషన్ షాప్ డీలర్లు అయ్యుండి కూడా బినామీల పేరుతో మరొక షాపు డీలర్‌గా అవకాశం దక్కించుకుంటున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిస్పక్ష పాతంగా వ్యవహరించి నిజమైన అర్హులను నియమించాలన్నారు. కార్యక్రమంలో కర్నాటి శివరామకృష్ణ, గునగంటి నాగరాజు, ఆవుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కుట్టు మిషన్లు



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ లోని పైలాన్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలకు బాల భవన్ ఆధ్వర్యంలో బుధవారం రెండు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు మాట్లాడుతూ తమ విద్యార్థులకు ఈ కుట్టు మిషన్లు స్వతహాగా చేతి పనులు నేర్చుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అందుకు వారికి చేతి పనులు అల్లికలు నేర్చుకుంటానికి జిల్లా బాలభవన్ ద్వారా చేతి పనులు అల్లికలు నేర్చుకునేందుకు జిల్లా బాలభవన్ ద్వారా ఒక శిక్షకుడిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఈ విద్యా సంవత్సరం నుండి వ్యాధులకు తమ పాఠశాలలో కరాటే, డ్రాయింగ్, డాన్స్, కంప్యూటర్ నేర్చుకొనుటలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని ఇన్ని వసతులు ఉన్న తమ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను నేర్పించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో బాల భవన్ సూపరింటెన్డెంట్ శ్రీబాలు, మధుసూదన్,ఉపాధ్యాయులు రాజబాబు, లాలు, అంజయ్య శ్రీనివాసరెడ్డి, భాగ్య, అజయ్ రాణి నరేష్ లు పాల్గొన్నారు.



# ఎమర్జెన్సీపై అవగాహన

**ప్రజాపక్షం/యాదాద్రి :** 1975 జూన్ 25 ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానమంత్రి ఇంద్ర గాంధీ ఎమర్జెన్సీ విధించి నేటికి 50 సంవత్సరాలు గడిచిన సందర్భంగా రాజాపేటలో యువమోర్చా అధ్యక్షులు మార్కశివ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యువ మోర్చా నాయకుడు బూరుగు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వాన్ని రద్దు చేసి దేశంలో ఎమర్జెన్సీ విధించడం కారణంగా దేశ ప్రజల సార్వభౌమాధికారాన్ని స్వతంత్ర భారతదేశంలో 21 నెలలు ఈ దేశానికి చీకటి రోజులుగా మిగిలిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు సాధన బోయిన శంకర్, కాసోజు సంపత్, వెంకటేష్, సంపత్, రవి, దిడ్డి సత్తయ్య, మెందు మణికంఠ పాల్గొన్నారు.

# తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** రాష్ట్రంలో తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియడంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని, వీధిలైట్లు మంచినీటికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామీణ ప్రాంతాలలో ఆస్తుల ధ్రువీకరణ విషయంలో నిర్మాణాల విషయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న సర్పంచుల బిల్లులను తక్షణమే విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనన ఆధారంగా రిజర్వేషన్లను అమలు చేస్తూ ఎన్నికల నిర్వహించాలన్నారు.

# ఆర్యవైశ్య అసోసియేషన్ అన్నదానం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ఆర్యవైశ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆశాడం మాసం మొదటి అమావాస్య పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బస్సు ప్రాంగణం ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచికంటి భాస్కర్ గుప్తా పాల్గొని ఆయన చేతుల మీదుగా అన్నధాన కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్య అసోసియేషన్ అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,నాంపల్లి శ్రీనివాస్,తడకమళ్ల శ్రీనివాస్,రామిశెట్టి ప్రభాకర్,దాచేపల్లి శ్రీనివాస్,రాంశెట్టి ప్రభాకర్,దాచేపల్లి రాజు,విజయ్,ఊర కృష్ణమూర్తి,కామిశెట్టి వెంకటేశ్వర్లు,శోభన్ బాబు,నీలా రమేష్,చెరుకు అశోక్ పాల్గొన్నారు.

# సంవిధాన్ హత్య దివస్



**ప్రజాపక్షం/యాదాద్రి :** ఆలేరు పట్టణంలో 1975 జూన్ 25 ఎమర్జెన్సీ దే( సంవిధాన్ హత్య దివస్) విధించి అర్ధ శతాబ్దం గడిచిన సందర్భంగా బిజెపి పట్టణ శాఖ ఎస్ఆర్ కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు ఆనాటి చీకటి, పీడ దినాల గురించి, అక్రమ అరెస్టులు నడి రోడ్లమీద లాఠీ దెబ్బల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, పట్టణ జనరల్ సెక్రటరీలు సుంకరి సృజన్ గౌడ్, ఎలగల వెంకటేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, శక్తి కేంద్రం ఇంచార్జ్ పత్తి రాములుపాల్గొన్నారు.

## జిల్లా చైర్మన్‌గా యెల్లంల శ్రీధర్‌రెడ్డి

ప్రజాపక్షం/మోటకొండూర్ : జాతీయ మానవ హక్కుల కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్‌గా యెల్లంల శ్రీధర్ రెడ్డిని నియమిస్తూ ఆ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బద్దిబడిగ శ్రీనివాస్ రెడ్డిలు ఒక ప్రకటనలో ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల జిల్లా కమిటీ చైర్మన్‌గా బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, నన్ను జిల్లా కమిటీ చైర్మన్ గా నియామకం చేసిన యాసీన్, శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అవినీతి అక్రమాలు జరిగినట్లు తమ దృష్టికి తీసుకువస్తే న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

## నోట్ బుక్స్ పంపిణీ



ప్రజాపక్షం/ మాడ్గులపల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంతవో వెంకటమ్మ ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, కుర్ర భిక్షం, లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దానయ్య, మురళీ, వెంకన్న, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభించాలి




ప్రజాపక్షం/చిట్యాలః రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హులైన వారికి అందజేయాలని కోరుతూ డివైఎఫ్ఐ నాయకులు బుధవారం నల్లగొండ జిల్లా చిట్యాల మండల తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండటానికి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకువస్తున్నామని రాష్ట్ర అవతరణ రోజున ప్రకటించి నేటికి కూడా అమలులోకి తీసుకురాలేదని విమర్శించారు. వెంటనే పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పంది నరేష్, వడ్డగాని మహేష్, మెట్టు వెంకటేష్, నరేష్, జక్కుల సతీష్, దండు మహేష్ పాల్గొన్నారు.

## తైక్వాండో ఓపెన్ నేషనల్స్‌కు రిఫరీగా అంబటి ప్రణీత్ ఎంపిక

ప్రజాపక్షం/నల్లగొండటౌన్: తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలకు నల్లగొండ పట్టణానికి చెందిన క్రీడాకారుడు అంబటి ప్రణీత్ రిఫరీగా నియమితులయ్యారు. ఈ నెల 25 నుంచి 27 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే 8వ ఓపెన్ జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు రిఫరీగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశాన్ని కల్పించిన తెలంగాణ తైక్వాండో రాష్ట్ర జనరల్ సెక్రటరీ గ్రాండ్ మాస్టర్ ఎ.ప్రవీణ్ కుమార్,అసోసియేషన్ ఆఫ్ నల్లగొండ డిస్ట్రిక్ సెక్రటరీ యూనస్ కమాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల ఆస్తులపై దాడి హేయం

ప్రజాపక్షం/చిట్యాలః నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులపై అధికారులను ఉసిగొల్పుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య విమర్శించారు. స్థానికంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థను చేతుల్లోకి తీసుకుని బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులను బనాయించడమే కాకుండా, వారి ఆస్తులపై కూడా రెవిన్యూ అధికారులతో దాడులు చేయిస్తూ ఉండటం హేయమైన చర్య అని అన్నారు. మండలంలోని చిన్న కాపర్తి గ్రామ మాజీ సర్పంచ్ వాణిశ్రీనివాస్‌కు చెందిన పౌల్ట్రీహౌజ్, గెస్ట్ హౌజ్‌లను రెవిన్యూ అధికారులు తెల్లవారు జామున వచ్చి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అన్యాయంగా నిబంధనలకు విరుద్ధంగా కూల్చివేతకు పాల్పడటం దారుణమైన విషయంగా ఆయన పేర్కొన్నారు. ఎలాంటి సర్వేలు చేపట్టకుండా కట్టడాలను కూల్చివేయడం దారుణమని ఈ విషయంపై జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడమే కాకుండా కోర్టుకు కూడా వెళతామని అన్నారు. స్థానిక సంస్థలు దగ్గర పడుతుండటంతో ఓటమి చెందుతామన్న భయంతో బిఆర్ఎస్ నాయకులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే సమయం ఆసన్నమైందని, స్థానిక సంస్థల ఎన్నికలలో వారు ఓటమి పాలు కావడం ఖాయమని చిరుమర్తి అన్నారు. ఈ సమావేశంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నాయకులు కూరెళ్ల లింగస్వామి, శ్రీనివాస్, గంగాపురం భాస్కర్, కొలను సతీష్, జనగాం నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.




## బనకచర్లకు అనుమతిచ్చింది మాజీ సిఎం కెసిఆర్



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కేసీఆర్, జగన్ ఇద్దరు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చిందే కేసీఆర్ అని టీడీపీ పట్టణ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తామంటే బీఆర్ఎస్ నాయకులు మేము ఒప్పుకునేదే లేదని అంటున్నారని, కాని కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్‌తో చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని ఆయన గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలతో మునిగిపోయిందని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణాలో తిరిగి తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం చంద్రబాబునాయుడుపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల వెంకన్నయాదవ్, నసీరొద్దీన్‌బాబా, కాశయ్య, అనంత రాములు, మచ్చ సైదులు, చావల వెంకటేశ్వర్లు, రమేష్‌నాయక్, దర్గాస్ ప్రభాకర్, లింగానాయక్, కాంతాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌లో జెడ్‌పి విద్యార్థుల ప్రభంజనం

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: 2024 సంవత్సరపు ఎన్ఎంఎంఎస్ ఫలితాలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు ప్రభంజనం సృష్టించి స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. నాగేశ్వర్‌రావు తెలియజేశారు. సోనీ షేక్, మండలి హిందూ, సునంద, లక్ష్మి, శివ, దుర్గాప్రసాద్, తిరుపతి, నిత్యలక్ష్మీ, వినోద్, పూజా, ప్రవీణ్, చంటి విద్యార్థులు ఎంపికవ్వగ వారిని బుధవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ విద్యార్థులకు సంవత్సరానికి 12వేల రూపాయల స్కాలర్ షిప్ చొప్పున నాలుగు సంవత్సరములు కేంద్ర ప్రభుత్వం స్కాలర్ షిప్‌లు ఇస్తుందని ప్రధానోపాధ్యాయులు అన్నారు. పూర్వ జెడ్పి సిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి గతంలో పలుమార్లు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారని ప్రధానోపాధ్యాయులు అన్నారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయుల బోధనచే ప్రతి సంవత్సరం నల్గొండ జిల్లాలో అత్యధికంగా కొండమల్లేపల్లి జెడ్పి విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు అత్యధికంగా ఎంపికవుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, జానునాయక్, సైదానాయక్, బాలాజీ నాయక్, సువర్ణ, అనురాధ, సుధాకర్, శ్రీధర్, గీతాంజలి, ప్రభావతి, నాగార్జున, శంకరయ్య, శ్రీనివాస్, అంజయ్య, నర్సింహా తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : మండలంలోని తుక్కాపురం మదిరే పోసానికుంటకు చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ సుధాకర్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండల నాయకులు నాగం లక్ష్మా రెడ్డి, తండ శ్రీశైలం గౌడ్, పాశం అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## ఎఐబిఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నాగునాయక్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా దామరచర్ల మండలం గణేష్‌పాడుకు చెందిన కొర్ర నాగునాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం నియామకపత్రాన్ని నాగునాయక్‌కు రాష్ట్ర అధ్యక్షుడు సబావత్ రాములునాయక్ అందచేశారు. ఈ సందర్భంగా నాగునాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 40వేల మంది గిరిజనులున్నారని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ సన్మానసభను విజయవంతం చేయాలని కోరారు. నాగునాయక్ ఎంపిక పట్ల బంజారా సంఘం నాయకులు సిద్ధునాయక్, ధీరావత్ రవితేజ, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, గోపినాయక్, మక్తనాయక్, నెహ్రూనాయక్, సైదానాయక్, జాఘ్లునాయక్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ ప్రకటించాలి



ప్రజాపక్షం/నిడమనూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లిస్టును అధికారులు ప్రకటించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను అధికారులను డిమాండ్ చేశారు, మండల పరిధి ఎర్రబెల్లి, సురేపల్లి, నిడమనూరు, వల్లభాపురం, గ్రామాలలో ఇండ్ల నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల కు ఇండ్లు మంజూరు కాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అధికారులు ఇకనైనా అర్హులైన లబ్ధిదారుల లిస్టును ప్రకటించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు, వారి వెంట సిపిఎం మండల కమిటీ సభ్యులు కొంచెం శేఖర్,వింజమూరు శివ, కేశవులు,కొండేటి సైదులు,పుల్లయ్య తదితరులు ఉన్నారు.

## సాగర్‌లో ప్రముఖుల సందడి

ప్రజాపక్షం/నందికొండ:అంతర్జాతీయ పర్యాటకేంద్ర మైన నాగార్జునసాగర్ లో బుధవారం పలువురు ప్రముఖులు సందడి చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి చంద్రశేఖర్ తివారి, బిజెపి నల్గొండ అధ్యక్షులు వర్షిత్ రెడ్డి తో కలసి బుద్ధ వనాన్ని సందర్శించగా,మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి కుటుంబ సభ్యులు, అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ హిస్టరీ విభాగానికి చెందిన విద్యార్థులు ప్రొఫసర్ లావణ్య ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ లోని బుద్ధ వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు బుద్ధ పాదాలవద్ద వందనం సమర్పించిన అనంతరం బుద్ధచరిత వనం, మహాస్తూపం సందర్శించారు. మహాస్తూపం లోపల ధ్యాన మందిరంలో ధ్యానం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ బుద్ధవనం ప్రశాంత వాతావరణంలో నిర్మించడం తనను ఎంతగానో ఆకట్టుకుంది అన్నారు. ఆ తరువాత వారు నాగార్జునకొండ, నాగార్జున సాగర్ డ్యామ్ ను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్, నాగార్జునకొండ,బుద్ధవనం చారిత్రక విశేషాలను వివరించారు.





## రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ 4వ తరగతి ప్రవేశాలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ నందు హకింపేట, అదిలాబాద్, కరీంనగర్ లో 4వ తరగతి పరీక్షల ప్రవేశానికి బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులను ఎంపిక చేశారు. జిల్లాలోని 34 మంది బాలుర, 16 బాలికల పాఠశాలలోని మొత్తం 56 మంది హాజరయ్యారు. వీరికి 09మోటార్ క్వాలిటి టెస్టులు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన మొదటి 10 మంది బాలురు, మొదటి 10 మంది బాలికలను ఎంపిక చేసి, రాష్ట్రస్థాయిలో జరిగే ఎంపిక కార్యక్రమానికి పంపనున్నట్లు జిల్లా యువజన, క్రీడాల అధికారి జి.రామచందర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ ఆజమ్‌బాబా, ఖేలో ఇండియా సెంటర్ కోదాడ కోచ్ నర్సింహారావు, ఎస్ఎటిజి హైదరాబాద్ కార్యాలయానికి చెందిన బాక్సింగ్ కోచ్ లోకేష్‌రాజ్, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం



ప్రజాపక్షం/వలిగొండ : జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మూసి భీమ లింగం కాల్వ కల్వర్టు పనుల కోసం సుంకిశాల, వలిగొండ గ్రామాల మధ్యన తవ్వకాలు జరిపి ఇంతవరకు పనులు పూర్తి చేయక, కాల్వ కింద ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల తీరు పట్ల మండల శాఖ తరపున రైతులు, భారతీయ జనతా పార్టీ నాయకులు సంయుక్తంగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సి.ఎన్.రెడ్డి, ఏలే చంద్రశేఖర్ , బంగారపు లింగస్వామి, బిజెపి జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, ఎలిమినేటి వెంకటేశం, రాచకొండ కృష్ణ, ఆనంద్, పుల్లయ్య, శ్రీనివాస్, రాములు, నరసింహ పాల్గొన్నారు.

## కమలమ్మ భౌతిక కాయానికి మహేందర్‌రెడ్డి నివాళులు

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు గ్రామ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వీరమళ్ళ సోమన్న అమ్మమ్మ కమలమ్మ అనారోగ్యంతో బుధవారం మరణించగా విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్గొండ మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని కమలమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ ఎంపిపి మహేందర్‌రెడ్డి, పూర్ణచందర్, ప్రభాకర్‌రెడ్డి, శేఖర్, దయాకర్ తదితరులు ఉన్నారు.



# 27న ఇందిరాపార్కు వద్ద ధర్నా



ప్రజాపక్షం/కోదాడ: జూన్ 27న హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు రాపర్తి రామనర్సయ్య, ఉపాధ్యక్షులు బడుగుల సైదులు అన్నారు. బుధవారం తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో భోజన విరామ సమయంలో కరపత్రం ఆవిష్కరించారు. ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను వ్యతిరేకించాలన్నారు. కార్పోరేట్, కేంద్రీకరణ, కాషాయికరణను ప్రోత్సహించే జాతీయ విద్యా విధానాన్ని, రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యపై 20శాతం నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగంలో ఉన్న 3వేల పాఠశాలలను సమర్ధంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి మార్కెండేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాపక్షం/గుండాల; తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆలేరు మాజీ ఎంఎల్ఏ బూడిద బిక్షమయ్యగౌడ్ బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికలు ఉన్నాయనే ఉద్దేశ్యంతోనే రైతులకు రైతు బంధు డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇంకా రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జమ చేయలేదని చాలా మంది రైతులు వడ్డీలను బ్యాంక్‌లలో కట్టిన రైతు రుణమాఫీ కాలేదని ఆవేదన చెందుతున్నారని అన్నారు. రైతులకు రైతు బీమా జాడలేకుండా పోయిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని ఆయన అన్నారు. నేటికి నూతన రేషన్ కార్డులు లేవని, మహిళలకు ఇస్తామన్న 2500 కూడా లేవని, ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకే ముందుకు లబ్ధిచేకూరుస్తున్నారని, గ్యాస్ సబ్సిడీ అమలు కావడంలేదని, సన్నాలకు బోనస్ ఇవ్వలేదని ఆయన అన్నారు. తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేసి పేదలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు భవిష్యత్తుకు మంచి బాటలు



ప్రజా పక్షం/నల్లగొండ టౌన్: జిల్లా స్థాయి విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించి రాష్ట్రస్థాయి క్రీడలలో గెలుపొంది భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని అదనపు ఎస్‌పి రమేష్ పిలుపునిచ్చారు.2025/26 సంవత్సరానికి గాను తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతిలో ప్రవేశానికై మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహిస్తున్న విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24, 25 న రెండు రోజులపాటు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.ఈ ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24 న బాలికలకు, 25 న బాలురకు ఎంపికలు నిర్వహించారు.బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు ఎస్‌పి రమేష్ హాజరై మాట్లాడుతూ జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలకు ఎంపికైై మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు.ఈ పోటీలలో సుమారు 20 మంది బాలికలు ,మండల స్థాయి నుంచి ఎంపికైన 45 మంది విద్యార్థులు హాజరయ్యారు .ఈ కార్యక్రమానికి సాట్స్ అబ్జర్వర్ గా రామకృష్ణ వ్యవహరించగా, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మహ్మద్ అక్బర్ అలీ, విద్య, తదితర శాఖల సిబ్బంది హాజరయ్యారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్

ప్రజాపక్షం/డిండి; ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని డిండి పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ రాజు బుధవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే బుధవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో గోనకల్ గ్రామ సరిహద్దు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు టిఎస్ 33 డి 9617, టిఎస్ 06 ఈఈ 4388ను పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్లు అయిన జేత్య తండాకు చెందిన రమావత్ అశోక్, చేదుడు బావి తండాకు చెందిన కాట్రావత్ లాలులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట పరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ తెలిపారు.





## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ అందించాలి

ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో పని చేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మండల టియుడబ్ల్యూజె నాయకులు స్థానిక మండల విద్యాధికారి సైదానాయక్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఇటీవల జిల్లా విద్యాధికారి అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల రాయితీ విషయంపై ప్రకటన చేయడం జరిగిందని, దానిని అమలు చేసే విధంగా ఎంఈఓ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ లాంటి ఇతర అంశాలపై కూడా రాయితీ అందేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ళ బయ్యన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు మెండె వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, నాయకులు జిట్ట మల్లేష్, అమరోజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు యూనిఫాంలు అందించాలి



ప్రజా పక్షం/నల్లగొండ టౌన్: ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందచేయాలని బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బడి బాటపేరుతో పట్టణంలోని బోయవాడలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు 70 శాతం మంది విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందలేదని అదేవిధంగా బాత్‌రూమ్‌లు సరిగా లేవని విద్యార్థులు తెలిపారు అన్నారు.వారం రోజుల పాటు బి ఆర్ ఎస్ వి బడి బాట కొనసాగితుందని,విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై పోరాడుతామన్నారు .ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి బొమ్మెర్‌బోయిన నాగర్జున,మైనం యుగందర్, జెట్టి శివప్రసాద్,కుంటిగొర్ల లింగయ్య, లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మీలా ఆశయాలు సాధించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట: సుధాకర్ పివిసి అధినేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీలా సత్యనారాయణ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలోని పివిసి కార్యాలయంలో మీలా సత్యనారాయణ 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సూర్యాపేట పేరును దేశంలోనే గుర్తుండేలా వ్యాపారం చేస్తూ అనేక మందికి జీవనోపాధి కల్పిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పివిసి ఎండి మీలా మహదేవ్, నాయకులు చింతమళ్ల రమేష్, కరుణాకర్, రాంబాబు, జావిద్‌బేగ్, సాయినేతశర్మ, చంద్రమోహన్, శ్రీధర్, సుధాకర్ పివిసి సిబ్బంది పాల్గొన్నారు.
సుధాబ్యాంకు చైర్మన్ దివంగత మీలా సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా సుధాబ్యాంకులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుధాబ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్, చంద్రశేఖర్, గండూరి శంకర్, పెద్దిరెడ్డి రాజా, గాలి శ్రీను, అంజన్‌ప్రసాద్, కోటేశ్వరి, మధు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/యాదాద్రి :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలని, జిల్లాలో పారిశుద్ధ్యం పై శ్రద్ధ చూపాలని ,వన మహోత్సవంలో భాగంగా జిల్లా లో మొక్కలు నాటి లక్ష్యాలను చేరుకోవాలని, వంటి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అన్ని మండలాల స్పెషల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు,లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో యాదాద్రి భువనగిరి జిల్లాను అగ్రగామిగా ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కోరారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్దిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జడ్పీ సీఈఓ శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయ సింగ్, డిపిఓ సునంద, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ సిబిఎస్ఇ స్కూల్‌ను సీజ్



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపల్ కేంద్రం లోని కస్తాల రోడ్డులో ఉన్న లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ సిబిఎస్ఇ స్కూల్‌కు విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో సీఎంవో కె.రవీందర్ , చండూరు మండల విద్యాశాఖాధికారి ఊట్కూరు సుధాకర్‌రెడ్డి బుధవారం స్కూల్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలను బుధవారం సందర్శించి ,రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేవని తేలిన పిదప పాఠశాలను సీజ్ చేసినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ అనుమతులు లేని పాఠశాలలకు పంపడం వల్ల భవిష్యత్తులో పిల్లలకు స్టడీ కండక్టర్ సర్టిఫికెట్ , టీసీ పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు , విద్యాశాఖ అనుమతులు లేకుండా మండలంలో పాఠశాలలను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## తహసీల్దార్‌లతో ఆర్‌డిఓ సమావేశం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ డివిజన్ పరిధిలోని తహశీల్దార్ లకు బుధవారం రజస్వ మండలాధికారి (ఆర్డీవో) కార్యాలయం దేవరకొండలో ఆర్డీవో రమణారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ సదస్సులు, భూ భారతి, రేషన్ కార్డులు, ఎలక్షన్ క్లెయిమ్స్, మీసేవ అప్లికేషన్స్‌తో పాటు ఐడెంటిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ ఫర్ ప్లాంటేషన్ గురించి సమావేశంలో చర్చించారు. ఆయా మండలాల్లో సంబంధించిన అప్లికేషన్లపై క్షేత్ర స్థాయిలో సమాచారం తెలుసుకున్నారు. రేషన్ కార్డులు, ఎలక్షన్ క్లెయిమ్, మీసేవ అప్లికేషన్స్‌కు సంబంధించిన వివరాలపై మండలాలల వారీగా సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

## డ్రగ్స్, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/వలిగొండ :** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం వలిగొండ మండల కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల లీగల్ సర్వీస్ రామన్నపేట ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కం మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ సమక్షంలో లీగల్ సర్వీస్ టీం సభ్యులు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యుగంధర్ గౌడ్ మరియు ఎక్సైజ్ శాఖ మోత్కూర్ ఎస్సై క్రాంతి వారి సిబ్బందితో హాజరయ్యారు. ఈ కార్యక్రమం నందు హాజరైన అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, సమాజంలో మార్పు రావడానికి విద్యార్థులు పునాది అని అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలనుసారం నందు ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ ,ఎంపవర్మెంట్ కమిటీ ను అక్క అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఇన్చార్జి టీచర్ స్వామి రాజు, ఉపాధ్యాయ బృందం, లీగల్ సర్వీస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, పోలీస్ శాఖ సిబ్బంది, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి యువకుడి మృతి

**ప్రజాపక్షం/చింతపల్లి:** ఓ యువకుడు అతివేగంగా, అజాగ్రత్తగా బైక్ పై ప్రయానిస్తూ ఆ బైక్ ఒక్కసారిగా అదుపు తప్పడంతో చెట్టుని ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం దేవకొండ మండలం ఎల్లారెడ్డిబావి గ్రామానికి చెందిన శిఖలమెట్ల శ్రీను కుమారుడు అభిలాష్ (23)తన బజాజ్ పల్సర్ బైక్ పై బుధవారం తన స్వగ్రామం నుండి హైదరాబాద్‌కు ప్రయాణమయ్యాడు. ఈ క్రమంలో మండల పరిధిలోని అనాజిపురం గ్రామ సమీపానికి రాగానే అతివేగంగా ఉన్న తన బైక్ ఒక్కసారిగా అదుపుతప్పడంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొనగా ముఖానికి తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బైక్‌ను అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో పాటు హెల్మెట్ ధరింకపోవడంతో ప్రాణం కోల్పోవాల్సి వచ్చిందని ఎస్సై తెలిపారు. అదే విధంగా మృతుడు మద్యం సేవించి ఉండవచ్చని ఎస్ఐ అనుమానం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్సై రామ్మూర్తి తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత


**ప్రజాపక్షం/వలిగొండ :** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో వలిగొండ మండలం గుర్నాథ్ పల్లి గ్రామానికి చెందిన భాగ్యమ్మకు రూ.24,000, గోపరాజుపల్లి గ్రామానికి చెందిన పి.పుష్పమ్మకు రూ.19,000, అరూర్ గ్రామానికి చెందిన బి.శ్రీశైలంకు రూ.60,000 విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు శివయ్య గౌడ్, బత్తిని సహదేవ్ గౌడ్, పులిపలుపుల రాములు, చిలుగూరిసత్తిరెడ్డి, సలిగంజి బిక్షపతి, గుర్నాథ్ పల్లి భాస్కర్, బంధారపు నరసింహ, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెగిపడిన హై టెన్షన్ విద్యుత్ వైరు..

తప్పిన పెను ముప్పు...

**ప్రజాపక్షం/నందికొండ:** హిల్ కాలనీ లోని ఆఫీసర్స్ క్లబ్ పక్కన 33 కే వి విద్యుత్ వైరు తెగి గోడ మీద పడటంతో పెను ప్రమాదం తప్పింది. గోడ పక్కనే జాతీయ రహదారి 565 ఉండటం అసమయంలో అక్కడ మనుషులు కానీ ఏ వాహనాలు కానీ రాకపోకలు సాధించకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది.ఇది చెన్నై, హైదరాబాద్, కర్ణాట కవైపు వెళ్లే వాహనాలకు ప్రధాన రహదారి కావడం, అందునా పర్యాటక కేంద్రం కావటంతో నిత్యం విహార యాత్రికులు, అనే క తేలికపాటి వాహనాలు, భారీ వాహనాలు, అతి భారీ వాహనాలు, స్కూలు బస్సులతో పాటు నిత్యం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థబస్సులుప్రయాణికులతో అత్యంత రద్దీగా రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ఆ పక్కనే హై టెన్షన్ విద్యుత్ వైరు తెగి పడిపోయి ఉండటంతో పెను ప్రమాదం తప్పినట్లుఅయింది.గతంలో



పైలాన్ కాలనీ ఆటో స్టాండ్ వద్ద ఇలానే విద్యుత్ వైర్లు తెగి ఆటో మీద పడటంతో పెన్షన్ కోసం ఆటోలో కూర్చున్న వృద్ధురాలు అక్కడికక్కడే మరణించగా గతంలో ఇదే ప్రాంతంలో పందులపై పడడంతో అవి అక్కడి కక్కడే మరణించడంజరిగింది. తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది జరగబోయే ముప్పును గుర్తించి ప్రమాద గంటికలు మ్రోగక ముందే తెగిపోయిన హై టెన్షన్ విద్యుత్ వైర్లు పునరుద్ధరించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నేల కూలిన విద్యుత్ స్తంభం



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల నూతనంగా విద్యుత్ స్థంభాలను నాటి వదిలేశారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మలపల్లికి వెళ్లె దారి సమీపంలో డాన్‌బోస్కో జూనియర్ కళాశాల రోడ్డు దగ్గర నాటిన స్థంభం అనుకోకుండా కూలీ రోడ్డు పక్కన పడిపోవడంతో సమీపంలో ఉన్న వారు భయభ్రాంతులకు గురైయ్యారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో స్థంభాన్ని భూమిలోకి 5ఫీట్లు నాటాలి కాని లోపలికి 2ఫీట్లు మాత్రమే నాటి గాలికొదిలేశారు. అక్కడే సమీపంలో ఉన్న నాలుగు చక్రాల బజ్జీల బండిపై పడటంతో బండి నుజ్జునుజ్జయింది. స్థభం రోడ్డుపై పడితే ప్రాణనష్టం జరిగి ఉండేదని జనాలు తిరిగే ప్రదేశాలలో కాంట్రాక్టర్ ఇంత నిర్లక్ష్యంగా పనులు చేస్తుడడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థంభాలు నాటేటప్పుడు 5ఫీట్లలోతు నాటి సిమెంట్ కాంక్రీటుతో ఫిల్ చేసినప్పేడు నాణ్యతగా ఉంటుంది.

## లబ్ధిదారులకు మెండిచేయి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** రాష్ట్రంలో ప్రజాపాలన కాకుండా పార్టీ పాలన కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ దుయ్యబట్టారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో ఘోరంగా విఫలమైందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే దమ్ములేదని ఆయన అన్నారు. .ఈ సమావేశంలో బిజేవైఎమ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్‌కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, భాజపా మండల ఉపాధ్యక్షులు నోముల నాగరాజు, చిరుమర్తి వెంకన్న, ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సత్తయ్య, బిళ్ళకంటి శ్రీకాంత్, కార్యదర్శులు,సీనియర్ సీటిజన్ పాల్వాయి భాస్కర్ రావు, పాలకూర రమేష్ పాల్గొన్నారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తూనం నర్సయ్య (70) బుధవారం గ్రామ సమీపంలోని ఎండిపోయిన బావిలో ఆవు దూడను రక్షించే క్రమంలో ప్రమాదవశాత్తు జారీ బావిలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. తూనం ఉపేంద్ర ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

# వ్రత టికెట్ల ధరల పెంపుకు రంగం సిద్ధం

### శెల్లా, కనుము పంపిణీకి ఇఒ సుముఖం
### పూజారుల ప్రయోజనాలకేనా!



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** తెలంగాణకే తలమానికంగా వెలుగొందుతూ అంతర్జాతీయ క్షేత్రంగా ప్రఖ్యాతిగాంచిన యాదగిరిగుట్ట దివ్యక్షేత్రం సత్యనారాయణ స్వామి వ్రతాలకు రెండో అన్నవరంగా ప్రసిద్ధిచెందింది. సత్యదేవుని వ్రతాలు నిర్వహించేందుకు దేవస్థానం ప్రత్యేక చొరవతో అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు ఏర్పాటు చేశారు. రూ. 800 తో వ్రతాలకు కావాల్సిన వస్తు సామాగ్రిని దేవస్థానమే అందిస్తున్నారు. ఐతే జూలై 1 నుంచి సామాగ్రితో పాటు శెల్లా, కనుము పంపిణీ చేసేందుకు ఆలయ ఈవో ఈ నెల 12న ప్రకటించారు. ఇందుకుగాను దేవస్థానం వెయ్యి రూపాయలకు పెంచనుంది. దీంతో భక్తుల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుంది. టికెట్ల ధరలు పెంచి భక్తుల జేబులు ఖాళీ చేసే నిర్ణయాలకు పునరాలోచన చేయాలని స్థానిక భక్తులు డిమాండ్ చేస్తుంది.

**శెల్లా, కనుము పంపిణీ పై చర్చ**

ఇక్కడ సత్యనారాయణ స్వామివారి వ్రతాలు చేసుకునేందుకు టికెట్టు ధర రూ.800 ఉంది. దానికి అదనంగా 200లు కలిపి 1,000కి పెరగనుంది. దీనికి తోడు అదనంగా శెల్లా, కనుము అందజేస్తామని ఈవో నిర్ణయించారు. ఇప్పుడు ఈవో ప్రకటన భక్తుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. దేవస్థానం అదనంగా అందజేయనున్న శెల్లా, కనుము ఎవరికి ప్రయోజనం కలుగనుందనే? అనే ప్రశ్న తలెత్తుతోంది. పూజారులే నేరుగా శెల్లా, కనుము అందజేసే పరిస్థితులు రానున్నాయని చర్చసాగుతోంది. పూజారుల కోసమే ఈ విధానం ప్రవేశపెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పూజ సామాగ్రితో పాటు శెల్లా, కనుము నేరుగా భక్తులకు అందజేస్తారా? లేక పూజారుల ద్వారా అందజేస్తారా? భక్తుల నమ్మకాన్ని సొమ్ము చేసుకునేందుకు వ్యక్తిగతంగా పూజారులే భక్తులపై కప్పేస్తారా? అలా చేస్తే మాత్రం భారీగా అక్రమ ఆదాయం సవ కూరే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**సొమ్ము చేసుకునేందుకు మార్గం**

ఇప్పటికే వ్రత పీటల వరకు పూజారులు దక్షిణం పేరుతో వెళ్తుంటారు. అలా వెళ్లొద్దని మౌఖిక ఆదేశాలు ఉన్నప్పటికి వారి అలవాటులో భాగంగా వెళ్తుంటారు. ఇప్పుడు శెల్లా, కనుము పేరుతో మేమే భక్తుల మేడలపై కప్పేస్తాం? అంటూ మరింత సొమ్ము చేసుకోవడానికి కొత్త పద్ధతులు పాటిస్తారేమోనని భక్తులు వాపోతున్నారు. దక్షిణం పేరుతో భక్తుల నుంచి వసూలుకు పాల్పడతారని ఆరోపణలు వెలువడుతున్నాయి. అసలు శెల్లా, కనుము ప్రవేశపెట్టిందే వారి కోసమని స్థానికులు ఆరోపిస్తున్నారు. భక్తుల (విశ్వాసాన్ని) సొమ్ము చేసుకునేందుకు ఏ మాత్రం ఆలోచించరని పట్టణంలో ఏ చోట చూసిన ఇదే విషయం ప్రస్తావిస్తున్నారు. పూజారులు చాపకింద నీరులా శెల్లా, కనుము పేరుతో భారీగానే దందాకు పాల్పడుతారేమోనని గుట్టలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

**అక్రమాలకు అవకాశం**

వ్రతాల తాకిడి అనుగుణంగా అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండగా పూజకు కావాల్సిన వస్తు సామాగ్రిని అందిస్తున్నారు. నెలలో సుమారు ఐదు వేల వ్రతాలు జరిగితే వ్రత పీట నుంచి కేవలం 100 నుంచి 500ల వరకు వసూలు చేస్తే అవి లక్షల్లో అక్రమ ఆదాయం సమకూరనుందని స్థానికులు లెక్కలు వేస్తున్నారు. ఈ విధానం పూజారులకు మరింత కలిసొచ్చే ఆదాయ మార్గమని భక్తులు భావిస్తున్నారు. దీని వెనుక దేవస్థాన కీలక అధికారి సోదరుడు (వ్రతాల పూజారి) ఈ విధానంతో భక్తుల నుంచి మరింత మెప్పుతో పాటు లబ్ధి చేకూరేందుకు అధికారులకు ఉచిత సలహాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

**టికెట్ల ధరలు పెంచడం భక్తులకు భారం : ఆకుల శ్రీనివాస్ (స్థానిక భక్తుడు యాదగిరిపల్లి)**



ఆధ్యాత్మికతను పంచేదీ పోయి ఆదాయమే ప్రధాన లక్ష్యంగా టికెట్ల ధరలు పెంచితే భక్తులకు భారమే పెరుగుతుంది. సేవా దృక్పథంలో కాకుండా వ్యాపార దృక్పథంతో దేవస్థానంలో భక్తులకు సేవలు అందడం దురదృష్టకరం. ఏది ఏమైనా ధరల పెంపు పునరాలోచన చేయాలి. లేదంటే స్థానికంగా ఆందోళన చేపడతాం.

**పూజారుల ప్రయోజనాలకే శెల్లా, కనుము ప్రవేశపెట్టారు : పేరబోయిన మహేందర్ (కార్యదర్శి, ఏఐవైఎఫ్, యాదాద్రి జిల్లా)**



పూజారుల ప్రయోజనాలకే శెల్లా, కనుము విధానం ప్రవేశపెట్టనున్నారు. దక్షిణం పేరుతో భక్తుల నుండి భారీగా వసూళ్లకు పాల్పడే అవకాశం ఉంది. ఒకవేళ నిజం కాకుంటే వ్రత మండపాల్లో పూజారులు విధులు నిర్వహించే చోట సీసీ కెమెరాలు బిగించాలి. దేవస్థానం పరిధిలో దక్షిణం పేరుతో దోపిడీ చేయకుంటే సీసీ కెమెరాలు ఎందుకు బిగించరో అధికారులు సమాధానం చెప్పాలి.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి

### ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ అసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించి ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీచేసి రోగులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. వార్డుల్లో తిరుగూ రోగులతో మాట్లాడి వైద్యసేవలపై ఆరా తీశారు. మరుగుదొడ్లు, జనరల్, డయాలసిస్ వార్డులు, ఫార్మసీ స్టోర్స్, డైట్, కిచెన్ రూమ్‌లను తనిఖీచేశారు. రోగులకు అందిస్తున్న వైద్యసేవలను అక్కడి వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది అందిస్తున్న సేవలను అక్కడ చికిత్స పొందుతున్న రోగులను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు, ఆవరణలో పారిశుద్ధ్యం విషయంలో లోటుపాట్లు ఉండటానికి వీలులేదని, పారిశుద్ధ్యనికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. ఫార్మసీ స్టోర్స్‌లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఏదైనా కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ విషయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు మందుల స్టాక్ వివరాలను తెలుసుకుంటూ అయిపోయిన వాటిని వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కిచెన్ విభాగంలో ఫిర్యాదు రాకుండా చూడాలని, నిర్దేశిత మెనూ ప్రకారం రుచికరమైన ఆహారపదార్థాలను రోగులకు అందించాలని సూచించారు. రోగులతో పాటు వెంట వచ్చే వారిని ఇబ్బందులకు గురిచేయకుండా జాగ్రత్తగా ఉండాలని స్పష్టంచేశారు. ల్యాబ్ లో రోగులకు పరీక్షలు నిర్వహించిన వెంటనే అలస్యం చేయకుండా రిపోర్టులు వారికి అందజేయాలన్నారు. అవసరమైన రోగులకు నిత్యం పరీక్షలు నిర్వహించి ఫలితాలకు తగినట్లుగా చికిత్సలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ల్యాబ్‌లో ఎవరికి ఏఏ పరీక్షలు చేస్తున్నారో రికార్డులో నమోదుచేయాలని అక్కడి సిబ్బందికి సూచించారు. రికార్డులను పరిశీలించి పరీక్షల కిట్ల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల కోసం ప్రైవేటు ఆస్పత్రులకు రోగులను రిఫర్‌చేయవద్దన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అనుమతి లేకుండా విధులకు గైర్హాజర్ అయితే శాఖపరమైన చర్యలు తీసుకోవలసివస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ ఎల్ కిరణ్‌కుమార్, డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ బి. కిరణ్‌కుమార్, ఆర్ఎంఒ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ రాంబాబు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు ఇసుక అందుబాటులో ఉంచుకోవాలి

### మైనింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఇసుక కొరత లేకుండా ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మైనింగ్, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మైనింగ్, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇసుక కొరత రాకుండా టిజిఎండిసి చూసుకోవాలని వివరాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు టిజిఎండిసికు అందించాలని, నేరుగా అవసరమైన చోట ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఖమ్మం కొత్తబస్టాండ్ దగ్గర, డిగ్రి కళాశాల ఎదురుగా సాండ్ బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాండ్ బజార్ నిర్వాహణ స్వయంసహాయక మహిళా సంఘాలకు అప్పగించడం వలన ఇసుక అమ్మకాలు, నెలకు ఎంత ఆదాయం వారికి సమకూరుతుందో నివేదిక అందించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు నిబంధనల ప్రకారం జీరో పర్మిట్ విధానం పటిష్టంగా అమలుచేయాలన్నారు. ఈ సమావేశంలో మైన్స్ ఏడి సాయినాథ్, టిజిఏడిసి పివో జి.శంకర్‌నాయక్, ఎస్ఇ ఎం.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్‌భగీరథ ఇఇ వాణిశ్రీ పాల్గొన్నారు.

## గురుకులంలో విద్యార్థులకు ఫోన్ సౌకర్యం

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని గురుకుల కళాశాలలో ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు ఫోన్ సౌకర్యాన్ని అందుబాటులోకి వచ్చినట్లు ఈ విషయమై కళాశాలలో ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ కనకదుర్గ తెలిపారు. ఆరు ఫోన్ బాక్సులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కేవలం తల్లిదండ్రుల ఫోన్ నెంబర్ కి మాట్లాడేందుకు ఈ సౌకర్యం కల్పించినట్లు వారు పేర్కొన్నారు. ప్రతిరోజు సమయాన్నిబట్టి 25 నిమిషాలు పాటు మాట్లాడేందుకు ఈ అవకాశం కల్పించినట్లు వివరించారు. అదేవిధంగా కళాశాలలో సమస్యల ఏమైనా ఉంటే నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ కు కూడా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకునేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడేందుకు ఈ ఫోన్ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గురుకులంలో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 600 మంది విద్యార్థులకు పైగా ఉన్నారన్నారు.

## వర్షాకాలం వ్యాధుల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/కల్లూరు:** వర్షాకాలం వేధించే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు నవ్య కాంత్, తబసుం లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాకాలంలో వేధించే వ్యాధులైన డెంగ్యూ, చికెన్ గున్యా, కలరా, మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, విరోచనాలు, ఎంప్లాయ్స్, లెప్టు స్పిరిట్ తదితర వ్యాధులు ఈ వానాకాలంలో వస్తాయని వీటి పట్ల అప్రమత్తంగా ఉంటే అవి మనకు రావని పేర్కొన్నారు. ఈ వ్యాధుల పట్ల గ్రామాల్లో తమ సిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. వర్షాకాలంలో వచ్చే అత్యంత సాధారణమైన వ్యాధి డెంగ్యూ దీనిపట్ల దోమ కాటు నుంచి రక్షించుకున్నట్లయితే దాని నుండి బయటపడవచ్చు అని ఈ వ్యాధి సోకితే శరీరంపై దద్దుర్లు తలనొప్పి అధిక జ్వరం లాంటివి లక్షణాలు ఉంటాయని, చికెన్ గున్యా నీటిలో నిలబడిన దోమ వలన వస్తాయని కీళ్ల నొప్పులు తలనొప్పి అధిక జ్వరం లాంటి లక్షణాలు ఉంటాయని, మలేరియా ఇది కూడా దోమ వలన వస్తుంది దీని వలన ఒళ్ళు నొప్పులు చలి జ్వరం తీవ్రమైన రక్తహీనత చెమటలు పట్టడం లక్షణాలు ఉంటాయి. కలరా కలుషితమైన నీరు ఆహారం వలన వస్తాయని ఈ వ్యాధి వలన త్వరగా అనారోగ్యానికి గురై మరణిస్తారని టైఫాయిడ్ వర్షాకాలంలో త్వరగా వచ్చే అంటువ్యాధి ఇది కడుపులో నొప్పి మలబద్ధకం జ్వరం, విరోచనాలు అపరిశుభ్రమైన ఆహారం కలుషితమైన నీటి వల్ల వస్తాయని వైద్యులు పేర్కొన్నారు. వర్షాకాలం వల్ల వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతూ తమ సిబ్బందికి అవగాహన కల్పించి గ్రామాలలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈ మూడు నెలలు పాటు గ్రామాలలో ఆరోగ్య ఉప కేంద్రాలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు కూడలి ప్రాంతాలలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు,పల్లె దవఖాన వైద్యులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధులను అరికట్టేందుకు సిద్ధం చేసినట్లు వైద్యులు సూచించారు. ప్రజలు కూడా పలు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.